RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 250 ఆదివారం జూలై 6 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# కబ్జా కోరల్లో



# జాన్ పహాడ్ దర్గా

-కబ్జాలో ఉన్న ఆక్రమణదారులు ఎవరు?

-జాన్ పహాడ్ దర్గా ఆదాయం ఎంత?

-జాన్ పహాడ్ దర్గా అక్రమార్కుల చేతుల్లో దుకాణాల ఏర్పాటులో లక్షల్లో ఆదాయం

-కబ్జాకు గురైన సైదన్న భూముల పై భూ అక్రమాణదారులపై చర్యలు తీసుకునే వారెవరు?

-అక్రమ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించడములో పి హెచ్ డి చేశారు.

-దీని వెనక పెద్దపెద్ద తలకాయలు ఉన్నట్లుగా అర్థమవుతుంది

-నిర్లక్ష్యంతో దేవుని ఆదాయానికి గండి దర్గా భూములకు దిక్కెవరు?...

-భక్తుల కోరిన కోరికలు తీర్చే పరమ పవిత్ర పుణ్యస్థలంగా కోరిన కోరికలు తీర్చే జాన్ పాడు దర్గా ఇప్పుడు ఎవరి కబ్జా కోరల్లో

-వక్స్ బోర్డు నుండి రావలసిన ఆదాయం మొత్తం ప్రవేట్ వ్యక్తుల జోబుల్లోకి.

-అధికారులకు కూడా తెలుసు కానీ ఎవరు నోరు విప్పరేమి...

మనప్రజాప్రతినిధి//పాలకవీడు:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పాలకీడు మండలంలో జాన్ పహాడ్ గ్రామంలో అత్యంత ప్రసిద్ధిగాంచినది జాన్ పహాడ్ సైదులు దర్గా అని చెప్పవచ్చు కుల మతాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రజలు ప్రజల



ఆరాధ్య దైవంగా కొలుస్తారు, తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులను చెల్లించుకోవడం జరుగుతుంది జాన్ పహాడ్ దర్గా అభివృద్ధి కోసం ఆనాడు దర్గా కింద ఉంచబడిన భూములు ఈరోజు రక్షణ లేకుండా పోయింది. అసలు ఈరోజు పరిస్థితి చూస్తుంటే దర్గా పక్కనున్న విలువైన భూములు ఆస్తులు పూర్తిగా ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలోకి చేరడంతో దర్గా పరిస్థితి అంతంత మాత్రమే తయారైంది. అంతేకాకుండా జాన్ పహాడ్ సైదన్న దర్గాకు అటాచ్మెంట్ ఆస్తులున్న భూములు పాలక వీడు మండల కేంద్రంలో సుమారు 70 ఎకరాల వరకు ఉన్నాయి. ఇప్పుడు ఆ భూములు ఎవరి చేతిలో ఉన్నాయి ఏమయ్యాయి కూడా తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో ఈ భూములు అమ్మకాలు కొనుగోలు జరిగినట్లు తెలుస్తుంది ఇదంతా కొంతమంది లబ్ది చేకూర్చటం కోసమే జరిగిందని ప్రజల గుసగుసలు. గత కొన్ని సంవత్సరాలుగా వక్స్ బోర్డు రావలసిన ఆదాయం మొత్తం కూడా ఇతరుల జోబుల్లోకి వెళ్ళటం జరుగుతుందనేది బహిరంగ రహస్యంగా మారింది. పాలకవీడు దర్గా అటాచ్ మెంట్ భూములు మొత్తం ప్రస్తుతం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్నాయని పక్క సమాచారం. ఈ విషయాలన్నీ అధికారులకు కూడా తెలుసు కానీ ఎవరు నోరు విప్పి చెప్తలేరు దీని వెనక పెద్ద పెద్ద తలకాయలు ఉన్నట్టుగా అర్థమవుతుంది. కబ్జాలో ఉన్న రైతులు ఎవరు. ఎంత కబ్జా కలిగి ఉన్నారు అనే విషయాలు బయటకు తీసి వారికే వర్ఫ్ బోర్డ్ నిబంధనలు మేరకు యాక్షన్ తీసుకుంటే

# కబ్జాలో ఉన్న ఆక్రమణదారులు ఎవరు ...?

**మొదటి పేజీ తరువాయి** బాగుంటుందని ప్రజల ఆవేదన. అక్రమ నిర్మాణాల బాగోతం మరోలా ఉంది దర్గా పరిసర ప్రాంతాల్లో ఉన్న దర్గా భూములలో ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలకు అడ్డగా. కొందరు అక్రమార్కులు అక్రమ రిజిస్ట్రేషన్ లతో పత్రాలు, దుకాణాలు ఏర్పాటు చేసుకొని లక్షలు ఆదాయం పొందుతున్నారు. దీనితో కబ్జాకు గురైన సైదన్న భూముల రక్షణ కోసం భూ అక్రమణా దారులపై చర్యలు తీసుకోవాలనీ ప్రజల ఆవేదన దర్గాను మరింత అభివృద్ధిలోకి తీసుకువచ్చి భక్తులకు మరెన్నో సదుపాయాలు కల్పిస్తూ గతంలో ఉన్న జానపాడు దర్గా ప్రభావాన్ని మళ్లీ తీసుకు రావాలని రెవెన్యూ డివిజన్ అధికారి, అధికారులు భక్తులు కోరుకుంటున్నారు..దర్గా భూములకు ఓపెన్ యాక్షన్ నిర్వహించాలి..పక్క రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో ఉర్సు ఉత్సవాలకు తరలివస్తుంటారు ఈ దర్గా ముస్లింలకు పవిత్ర స్థలమైనప్పటికీ హిందువులే అధిక సంఖ్యలో దర్శించుకుంటారు .జాన్ పహాడ్ సైదన్నను దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్ర కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు.జాన్ పహాడ్ దర్గా వద్దకు ప్రతి శుక్రవారం దర్శనానికి వస్తారు అక్కడ తీర్చుకునే మొక్కులను కందూరు అంటారు. కందూరు మొక్కులను మేకపోతు, గొర్రె పొట్టేలను నివేదంగా ఇవ్వడం ఆచారంగా వస్తుంది భక్తులు తమ మొక్కుల ప్రకారం మేక పోటీలను తీసుకొచ్చి వాటికి





స్నానం చేయించి అనంతరం అలలు చేయిస్తారు. ఇలాంటి పేరు పొందిన పవిత్రమైన జాన్ పహాడ్ దర్గా ఒకప్పుడు ఉన్న ప్రాధాన్యత ఇప్పుడు ఎందుకు చూసి చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. వక్ఫ్ బోర్డ్ కు సంబంధించినది ఆదాయం, ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులలో చేరిందని పెద్ద ఎత్తున గుసగుసలు అసలు రహస్యాలు కూడా అధికారులకు, నాయకులకు తెలుసు. అసలు ఎందుకు పట్టించుకోవడం లేదు. తక్షణమే అధికారులు స్పందించి కబ్జాకు గురైన, జాన్ పహాడ్ దర్గా కు సంబంధించిన ఆస్తులు,భూములు, దౌర్జన్యంగా షాపులు నడిపించడం పర్మిషన్ లేకుండా ఉన్న షాపులు తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు 1990లో జాన్ పాడు దర్గా భూములను వక్ఫు బోర్డువారికి అప్పగించడం జరిగింది ఇప్పటివరకు ఆ భూముల కవులు ఎవరికి ఇస్తున్నారు ఎంత ఇస్తున్నారు వివరాలు తెలియ పరచడం లేదు ఓపెన్ యాక్షన్ ( బహిరంగ వేలం ) ద్వారా తెలియపరచాలని ప్రజలు కోరుకుంటున్నారు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి వెళ్లిన ఆ భూముల రక్షణకై అధికారులు స్పందించడం లేదు ఈ సీజన్లోనైనా దర్గా భూములకు అధికారులచే ఓపెన్ యాక్షన్ నిర్వహించి దర్గా అభివృద్ధికి పాటుపడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు..పూర్తి వివరాలు ఎపిసోడ్ 2లో

